క్లుప్తంగా

నాణ్యమైన విద్యాబోధన చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఆదిలాబాద్‌అర్బన్ ఎంఈవో సోమయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పంజేషాలోని హిందీ హైస్కూళ్లను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పాఠశాలలకు హాజరు కావాలని సూచించారు.

వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ఇచ్చోడ: ప్రతీ నెల గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు అన్నారు. సోమవారం నర్సాపూర్ ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆహారంలో ఆకుకూరలు, పాలు, గుడ్లు ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

నేరడిగొండ: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎంపీవో లక్ష్మణ్, హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. మండలంలోని బోరిగాం గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో సోమవారం ధర్తి ఆభ జన్ భాగిదారి అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఎస్సీఆర్పీ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, ఆశ, కమల, అంగన్‌వాడీ టీచర్ చంద్ర పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'

ఆదిలాబాద్‌రూరల్: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీపీ గండ్రత్ రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని బూర్నూర్, యశ్వంత్‌గూడలో పర్యటించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు జమ చేశారని ఆరోపించారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేక పెరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గంగారాం, ముకుంద్ పటేల్, గంగాధర్, లస్మన్న, నరేశ్, సునీల్ పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: ఏజెన్సీలో అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగుదేవ్, నాయకులు పు ర్క లక్ష్మణ్, జంగులు అన్నారు. సోమవారం ఉట్నూ ర్ సబ్ కలెక్టర్ యువరాజ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలు ఇష్టారీతిన బుక్స్, బట్టలు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు పేదలకు కేటాయించాలని కోరారు. గత డీఎస్సీ వెరిఫికేషన్‌లో నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మద్యం పట్టివేత

సిరికొండ: మండలంలోని చిమ్మన్‌గూడి గ్రామంలో బెల్ట్ షాపులపై సోమవారం ఎస్సై శ్రీసాయి దాడి చేశారు. అక్రమంగా విక్రయిస్తున్న సుమారు రూ.7,800 విలువ గల మద్యం పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. బెల్ట్‌షాపులు నడుపుతున్న రాథోడ్ గోపాల్, రాథోడ్ జైవంత్ రావు, రాథోడ్ గోపాల్, జాదవ్ దినేష్, జాదవ్ శ్రీలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ రంగ కార్మికుల ధర్నా

కైలాస్‌నగర్: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజెంగుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమణ, మహేందర్, గంగయ్య, నర్సిములు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించిన ఒకరిపై కేసు

ఆదిలాబాద్‌రూరల్: నకిలీ పత్రాలు సృష్టించిన కేసులో ఒకరిపై సోమవారం రెండు కేసులు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. బాధితుడు తులసివ స్వామి 2007లో సర్వే నంబర్ 68/59లో రూ.83,500 ఒక ప్లాట్‌ను వకుళాభరణం ఆదినాథ్ వద్ద కొనుగోలు చేశారు. స్వామికి అమ్మిన ప్లాటు అక్కడ లేదు. లేని ప్లాట్లను నకిలీ పత్రాలు సృష్టించి తనకు అమ్మడం జరిగిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరో బాధితుడు చల్లా రవీందర్ అనే వ్యక్తి సర్వే నంబర్ 68లో ప్రకాష్ జైస్వాల్ అనే వ్యక్తి నుంచి మూడు ప్లాట్లను 2018లో కొనుగోలు చేశారు. ఈ మూడు ప్లాట్‌లను నరేందర్, వకుళభరణం ఆదినాథ్‌లు కలిసి ప్లాట్లకు ఉన్న సరిహద్దును పడగొట్టారు. వాటికి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసే ప్రయత్నం చేయగా వకుళాభరణం ఆదినాథ్‌పై మరో కేసు నమోదైంది.

ఆగని గ్లైఫోసెట్ దందా



గ్లైఫోసెట్‌ను పట్టుకున్న పోలీసులు (ఫైల్)

- మహారాష్ట్ర నుంచి తరలించి ఇక్కడ అమ్మకాలు
- భారీగా సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు

ఇచ్చోడ: నిషేధిత గ్లైఫోసెట్ విక్రయాలకు మాఫీయా రంగం సిద్ధం చేస్తుంది. గ్లైఫోసెట్‌ను గత కొన్ని సంవత్సరాల కిత్రం తెలంగాణ ప్రభుత్వం నిషేధించింది. దీంతో నిషేధిత గ్లైఫోసెట్ విక్రయించి భారీగా సొమ్ము చేసుకోవడానికి మాఫియా ఏర్పడింది. బోథ్ నియోజకవర్గం చుట్టూ మహారాష్ట్ర సరిహద్దు ఉండటం, అక్కడ నిషేధం లేకపోవడంతో ఇక్కడి మాఫీయాకు కలిసి వస్తుంది. దీంతో గత కొంత కాలంగా ఇక్కడి మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి గుట్టు చప్పుడు కాకుండా ఇక్కడికి తరలిస్తున్నారు.

విక్రయిస్తే చర్యలు

నిషేధిత గ్లైఫోసెట్ విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. ఈ మందును ప్రభుత్వం నిషేధించింది. రైతులు కూడా కొనుగోలు చేయవద్దు. నిల్వలు ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలి. దీని వాడకంతో భూసారం తగ్గుతుంది.

– బండారి రాజు, ఇచ్చోడ సీఐ

జిల్లాలో డిమాండ్..

ఇక్కడి ప్రాంతంలో గ్లైఫోసెట్‌కు మంచి డిమాండ్ ఉంది. మహారాష్ట్రలో రూ. 400 లీటర్ గ్లైఫోసెట్‌ను కొనుగోలు చేసి ఇక్కడ రూ. 600లకు విక్రయిస్తుంటారు. పత్తిలో కలుపు తీయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం, కూలీల కొరత, పెరిగిన కూలీల రేట్లతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గించుకునేందుకు దీనిని వినియోగిస్తారు. దీంతో గడ్డి మందుకు డిమాండ్ అధికంగా ఉంటుంది.

హరించనున్న జీవ వైవిధ్యం..

నిషేధిత గ్లైఫోసెట్ వాడకంతో జీవ వైవిధ్యం హరించపోనుంది. ఇది అతిగా వాడటం వల్ల పిచికారీ చేసిన వ్యక్తులు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. అంతే కాకుండా రానున్న రోజుల్లో సారవంతమైన నల్లరేగడి నేలలు కలుషితం అవుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది వాడిని భూముల్లో కొన్నేళ్ల తర్వాత పంటలు కూడా సరిగ్గా పండే అవకాశం కూడా ఉండదు.

'పొలంబాట'తో రైతులకు మేలు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

సాత్నాల: పొలంబాట కార్యక్రమంతో రైతులకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని సైద్‌పూర్‌లో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయమై ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి పొలంబాట కార్యక్రమం చేపట్టిందన్నారు. విడతలవారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు వర్షాకాలంలో సైతం చేనులకు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్ నియోజకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, ఇప్పటికే ఆరున్నర కోట్ల రూపాయలతో 100 కిలోమీటర్ల రోడ్డు పనులు మంజూరు చేయడంతో పాటు, పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో అస్తక్ సుభాష్, తారు, దినేష్, సురేశ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

సాత్నాల: మండలంలోని రామాయి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. శ్యామ్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. బూత్ స్థాయిలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో అస్తక్ సుభాష్, ఎంపీటీసీ మహేశ్, గంగన్న, లంకా రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సాత్నాల: మండలంలోని చిన్నగూడ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మినీ అంగన్‌వాడీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ. 10 లక్షల రూపాయలతో ఐటీడీఏ నిధులతో నిర్మించనున్న భవనానికి నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రోహిదాస్, గ్రామ పటేల్ లక్ష్మణ్, సురేశ్, తారు, దినేష్ పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

ఇచ్చోడ: దేశానికి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు రమేశ్, కద బాబారావు, గుమ్మడి భీంరెడ్డి, కొల్లూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు కేంద్రే బాలాజీ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భీంరావ్, ఆరెల్లి రాజలింగు, రాజేశ్వర్, ఖమ్ము, రాజువర్ధన్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని సుంకిడి గ్రామంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నక్క ధనంజయ్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం తమ ప్రాణాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. నాయకులు నాగార్జున రెడ్డి, కిరణ్, బోనగిరి స్వామి, మహేందర్ యాదవ్, కొంపెల్లి రవి, శివకృష్ణ, చంద్రకిరణ్ పాల్గొన్నారు.

జైనథ్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ బోయర్ విజయ మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లోక కరుణాకర్ రెడ్డి, ఎల్టి అశోక్ రెడ్డి, ప్రతాప్ యాదవ్, సత్యనారాయణ, ఏనుగు సూర్యరెడ్డి, పోచన్న, గంగన్న పాల్గొన్నారు.

గ్రామానికి రోడ్డు వేయిస్తా

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్: సొనాల మండలంలోని గుట్టపక్కతండా గ్రామానికి రోడ్డు వేయించే బాధ్యత తనదేనని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలోని కృష్ణ మందిరాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా.. పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, ప్రీతం రెడ్డి, సజన్, గులాబ్ సింగ్, ప్రతాప్ సింగ్, సదానందం, సుధీర్ రెడ్డి, సోమన్న, దేవేందర్ రెడ్డి, జీవన్ పాల్గొన్నారు.

పరామర్శ

సొనాల మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ కసిరె చిన్నయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం ఆయన్ను పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సాకెర గ్రామంలో రాథోడ్ సకారాం ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

ఉదారత చాటిన ఎమ్మెల్యే

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉదారత చాటారు. మండలంలోని సవర్గావ్ గ్రామానికి చెందిన రాథోడ్ ఇందల్ కుమారుడు రాథోడ్ సందీప్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చికిత్స నిమిత్తం తన సొంత నిధులు రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.67వేల 500 చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన గోతి చత్తర్ సింగ్‌కు రూ.60వేలు, ఇచ్చోడ మండలంలోని ధరంపూరి గ్రామానికి చెందిన అట్కలే బాలాజీకు రూ.7,500ల చెక్కలను ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

భీంపూర్: మండలంలోని గోమిత్రి గ్రామంలో ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్, శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అధ్యక్షుడు మెస్రం ప్రఫుల్, ఉపాధ్యక్షుడు రామానంద్, కమిటీ సభ్యులు పోచ్చన్న, ఫరీద్, హనుమాన్, నవీన్, రాహుల్, హరీశ్ పాల్గొన్నారు.

అడవి పందుల బీభత్సం



విత్తనాలు తిన్నాయని చూపుతున్న రైతు మహేశ్

సిరికొండ: అడవి పందుల బీభత్సం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. విత్తిన విత్తనాలు మొలకెత్త కు ముందే తినేస్తున్నాయి. మండల కేంద్రానికి చెందిన రుద్రారపు మహేశ్ తనకున్న ఒకటిన్నర వ్యవసాయ భూమిలో గత ఐదురోజుల క్రితం మూడు బ్యాగుల మొక్కజొన్న విత్తనాలు విత్తాడు. విత్తనాలు విత్తినప్పటి నుంచి వర్షం లేక దిగులు పడిన రైతులు శనివారం రాత్రి కురిసిన వర్షంతో సంతోషం వ్యక్తం చేశాడు. ఇప్పుడిప్పుడే మొలకెత్తుతున్న మొ క్కజొన్న విత్తనాలను ఆదివారం రాత్రి సమయంలో ఏమీ మిగల్చాకుండా తినేశాయి. పంటలపై అడవి పందులు దాడులు చేస్తున్నా.. అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇసుక వేలం



అధికారులు సీజ్ చేసిన ఇసుక డంపు

జైనథ్: పెనుగంగ పరివాహక గ్రామమైన ఆనంద్‌పూర్ గ్రామంలో ఈనెల 18న 14 ట్రాక్టర్ల ఇసుక డంపును అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆత్రం నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సోమవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వేలం నిర్వహించినట్లు తెలిపారు. వేలంలో 9 మంది పాల్గొన్నారని, అందులో ఒకరు రూ. 28 వేలకు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉల్లాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ అందజేత



వాలీబాల్ కిట్ అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: భోరజ్ మండలంలోని గిమ్మ గ్రామయూత్ సభ్యులకు కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వాలీబాల్ కిట్ అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు గిమ్మ సంతోష్ రావు స్థానిక ప్రజాసేవ భవన్‌లో అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దీపక్ రావు, నిఖిలేష్, బర్కుంటి రాజీవ్ పాల్గొన్నారు.

అపోహలు వీడి రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న ఎస్‌బీఐ సిబ్బంది

ఆదిలాబాద్‌టౌన్: రక్తదానంపై ఉన్న అపోహలు వీడి స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని శివాజీ చౌక్‌లో గల ఎస్‌బీఐ బ్యాంక్‌లో సిబ్బంది రక్తదానం చేశారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక యూనిట్ రక్తం ముగ్గురికి అవసరం అవుతుందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులతో పాటు వర్షాకాలంలో డెంగీ బాధితులకు ప్లేట్‌లెట్ రూపంలో పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రాంచంద్రరావు, సిబ్బంది సత్యనారాయణ, రవిశంకర్, సురేశ్, శివకాంత్, బాలకృష్ణ, అంకిత్ జాదవ్, శివకృష్ణ, ప్రశాంత్‌గౌడ్, దయానంద్, మహేందర్, వంశీ, మోహన్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

'రైతుభరోసా' ఇవ్వడం లేదని ఆందోళన



ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

నార్నూర్: బ్యాంకు అధికారులు రైతు భరోసా డబ్బులు రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ నాయకులు, రైతులు మండల కేంద్రంలోని బ్యాంకు ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళనకారులకు సీఐ రహీంపాషా ప్రజలకు ఇబ్బంది కలిగించేలా నిరసన చేపట్టవద్దని, శాంతియుతంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఆయన వారు వినకపోవడంతో బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. బీజేపీ మండలాధ్యక్షుడు భిక్షపతి రాథోడ్, సీనియర్ నాయకుడు జాదవ్ రెడ్డినాయక్‌లు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో అబద్ధాల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రైతుభరోసా డబ్బులు రైతులకు నేరుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చాల్కుర్ ప్రకాష్, నాయకుడు తొడసం బండు, జాదవ్ రాహూల్, చౌహాన్ భిక్కు, రైతులు పాల్గొన్నారు.

'టీచర్ల సమస్యలపై అలుపెరగని పోరాటం'

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలపై ఎస్టీయూ అలుపెరగని పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మూగ శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్గ ఉపసంఘంలో జరిపిన చర్చలు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంఘ బలోపేతానికి సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెజ్జంకి రవీంద్ర, సంఘ బాధ్యులు చంద్రశేఖర్, అశోక్, సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

టీయూసీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జగన్‌సింగ్



జగన్‌సింగ్

ఆదిలాబాద్‌అర్బన్: ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఆదిలా బాద్‌కు చెందిన జగన్ సింగ్ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల నిజా మాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర ప్రథమ మహాసభల్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్మిక సమస్యలపై భవిష్యత్ పోరాటాలపై, కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ రహీంపాషా

నార్నూర్: మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించాలంటే పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన ఉండాలని సీఐ రహీంపాషా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైబర్ మోసాలు, మత్తు పదార్థాల వినియోగం వాడకం వంటి మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. తమ భవిష్యత్ కలలను విద్యాభ్యాసం ద్వారా సహకారం చేసుకోవాలని తద్వారా తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ పేరు తెచ్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలు, సైబర్ మోసాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి మళ్లించకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజనేయులు, వైఎస్ ప్రిన్సిపాల్ ఓదేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై వ్యాసరచన పోటీలు

బోథ్: మండల పోలీసులు సోమవారం డ్రగ్స్ నిర్మూలన అనే అంశంపై మోడల్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై ప్రవీణ్ కుమార్ బహుమతులు అందజేశారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలని, ఇందుకోసం విద్యార్థులు, యువకులు పోరాడాలన్నారు. గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్‌రూరల్: ఇంటర్, డిగ్రీ చదువుతున్న గిరిజన బాలురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంద్రవెల్లి నందు పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ ప్రారంభించినట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో అడ్మిషన్ కోసం వసతి గృహ సంక్షేమ అధికారి, ప్రభుత్వ పోస్ట్‌మెట్రిక్ గిరిజన బాలుర వసతి గృహం ఇంద్రవెల్లిలో సంప్రదించాలని కోరారు.

17వ వారానికి చేరుకున్న పారాయణం

బోథ్: సొనాల గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే సామూహిక లింగాష్టక పారాయణం 17వ వారాలకు చేరుకుంది. ఉదయాన్నే భక్తులు ఆలయానికి చేరుకుని లింగాష్టక పారాయణం నిర్వహించారు. 21 వారాల పాటు లింగాష్ట పారాయణం కొనసాగుతుందని భక్తులు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

రిటైర్డు ఉద్యోగుల ఆందోళన

కైలాస్‌నగర్: పెన్షనర్లకు తీవ్ర నష్టం వాటిల్లేలా పార్లమెంట్‌లో చేసిన ఫైనాన్స్ చట్టం-2025ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి కలెక్టర్ రాజర్షి షాకు వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు కిష్టయ్య, రాజేశ్వర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, కిషన్, మధుకర్, నారాయణ రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై డీఎస్ఈకి ఫిర్యాదు

ఆదిలాబాద్‌టౌన్: ప్రైవేట్ పాఠశాలలపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులకు పీడీఎస్‌యూ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్, చైతన్య, నారాయణ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేష్ కోరారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సికిందర్, ప్రతమేష్, గణేష్ పాల్గొన్నారు.

భీంపూర్‌లో ప్రజావాణి



దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

భీంపూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్జీదారులు తమ సమస్యలను అధికారులకు వివరించారు. మండల ప్రత్యేకాధికారి కిషన్ మాట్లాడుతూ.. మొత్తం 82 అర్జీదారులు తమ సమస్యలను విన్నవించడం జరిగిందన్నారు. ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.